ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి
నెల్లూరు
ఆదివారం 5 నవంబర్ 2023 పేజీలు : 6





## నెల్లూరులో శాంతిభద్రతలపై డీజీపీ సమీక్షించాలి

- నెల్లూరు జిల్లాలో కొందరు పోలీసు అధికారుల అరాచకం శృతిమించుతోంది
- బొల్లినేనితో పాటు 21 మంది పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : నెల్లూరు జిల్లాలో కొంద రు పోలీసు అధికారుల అరాచకం శ్రుతిమించిపోతోందని మాజీమంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల సందర్భంగా జలదంకిలో టీడీపీ నాయకులు స్వీట్లు పంచుకుంటే మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుతో పాటు 21 మందిపై కేసు బనా యించడం దుర్మార్గమని ఆయన

..మిగతా 2 లో

# రాష్ట్ర ప్రగతి... చంద్రబాబుతోనే సాధ్యం

## వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది

- నిజం గెలిచింది..ప్రజాక్షేత్రంలో వైసీపీకి ఓటమి తప్పదు
- మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం



ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :

రాష్ట్రంలో వైసిపి పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిద్దామన్నారు. మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు తో పాటు అన్ని వర్గాల వారు ఈ రాక్షస పాలనలో పీడింపబడి మార్పును కోరుతున్నారని మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాష్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్గి నిప్పులాంటి నికార్సట్కన ప్రజా సేవకుడని, అలాంటి ప్రపంచ మేధావిని దోపిడీపై ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి 52 రోజులు పైగా జైలులో ఉంచారని ఆయన అన్నారు. చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు.గొడ్డలి పోటుతో బాబాయిని హత్య చేసిన కేసులో నిజాలను వెలికితీయటానికి ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టిన చరిత్ర హీనులు వైసీపీ వారిని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్ ని చూసి నవ్వే పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్ అండ్ కో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దిగజార్చరని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన తుది దశకు చేరిందని, ప్రజలందరూ చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పడం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణుల ముందు వైసీపీ ఆటలు ఇంకా సాగవని వారు నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు.



2



## మాజీ మంత్రి నారాయణకు... అపూర్వ స్వాగతం

2



- నాలుగో వార్డులో మాజీమంత్రి నారాయణ పర్యటన
- గడప గడపకు వెళ్లిన పొంగూరు నారాయణ



## నిరుద్యోగ యువతకు... ఉపాధి కల్పించడమే లక్ష్యం

2

- పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి
- వరల్డ్ ఫుడ్ ఇండియాలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



ప్రజాప్రశ్న
ఆదివారం 5 నవంబర్ 2023

# రాష్ట్ర ప్రగతి బాబుతోనే సాధ్యం!





**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రగతి చంద్రబాబుతోనే సాధ్యమని వైకాపా సాగిస్తున్న గుడ్డి పాలన నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కళ్ళు తెరవాలని. అధికారాన్ని అడ్డు పెట్టుకుని అక్రమాలకు తెరలేపి అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభు త్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓటుతో తరిమికొడదా మని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిడిపి తోనే ఈ రాష్ట్రానికి చక్కటి భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవలసుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలి మండలం పెద్దపరియ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జులపూడి విజయకుమార్ నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీప్రచార కార్యక్రమంలో శనివారం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ "నెలవల సుబ్రహ్మణ్యం"హాజరయ్యారు. అనంతరం ప్రజా వేదిక నిర్వహించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టబోతున్న ఆరు పథకాల ద్వారా ఆ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుంది అనే అంశాలపై వివరించారు. అనంతరం నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మనుగడ సాధించాలన్నా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది ఉన్నా అంతమందికి తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు ప్రభుత్వం అందిస్తుం దన్నారు. అదే విధంగా రైతులకు ప్రతియేటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తుందని, రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తూ నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.మూడు వేలు నిరుద్యోగభృతి అందిస్తుంద న్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విపరీతమైన ధరలను పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఫింఛన్ ను నేరుగా రూ. రెండువేలకు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎన్నికల సమయంలో ఫింఛన్ ను రూ. మూడు వేలు చేస్తుందని చెప్పిన జగన్ నాలుగున్నర సంవత్సరాలు గా ప్రజల్ని మోసం చేస్తున్నాడని అన్నారు. ఓటుతో సైక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలను కోరారు.

### ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయి

**- మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు**

నియంత ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. చంద్ర బాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. శనివారం 'బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం తో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రైతు మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు రామచంద్రయ్య పురుషోత్తం రాజు గొంతమడుగు కార్తీక్ రాజు, దువ్వూరు శ్రీనివాస్ రెడ్డి నాగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో శాంతిభద్రతలపై డీజీపీ సమీక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. 21 మందిపై కేసు బనాయించినా కడుపు మంట చల్లారక పక్కన ఇతరులు అనే పదాన్ని జోడించారని, టీడీపీ నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తుంటే జలదంకి ఎస్సైకి వచ్చిన నష్టమేంటో అని ఆయన ప్రశ్నించారు. అక్కడ ఎవరికైనా టీడీపీ నేతల సంబరాలతో ఇబ్బంది కలిగిందా. ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేశారా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతలు బస్సు యాత్రల పేరుతో వింజమూరులోని వీధులన్నింటినీ ఇటీవల స్తంభింపజేశారని అది పోలీసులకు కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ నాయకులతో జలదంకి ఎస్సై దురుసుగా ప్రవర్తించిన తీరు దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. నెల్లూరులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడానికి శాంతి ప్రదర్శన నిర్వహిస్తే మా అందరిపై కేసులు పెట్టారని, ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరులో ఏం జరుగుతుందో పోలీసు ఉన్నతాధికారులకు పట్టదా అని ఆయన ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో ఎస్పీగా పనిచేసి వెళ్లిన ప్రస్తుత డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి స్థానిక శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భక్షిస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మొదటి నుంచి సౌమ్యుడు, వివాదాలకు దూరంగా ఉండే బొల్లినేని రామారావుపై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి జలదంకిలో టీడీపీ నేతలపై బనాయించిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి నారాయణకు... అపూర్వ స్వాగతం



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం నాల్గో వార్డ్ శ్రీనివాసనగర్ రెండో వీధిలో... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పర్యటించారు. ముందుగా స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు వార్డ్ లోని గడప గడపకు వెళ్లి.ప్రజల్ని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ.వైసీపీ వైఫల్యాలను తెలియజేశారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని.మీరు ఎమ్మెల్యేగా గెలవాలని ప్రజలు కోరడంతో.నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన భారీ విజయం తథ్యమని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరూ టీడీపీని ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం ఐదు డివిజన్ లోని పార్టీ కార్యాలయాన్ని పొంగూరు నారాయణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజి జెడ్పిటిసి ముప్పాళ్ళ విజేతారెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచ్చి వాహనంపై ఊరేగిన కళ్యాణ వెంకన్న



**చంద్రగిరి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం పరిధిలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి సీతా లక్ష్మణ సమేత శ్రీ రాములు మరియు హనుమంతులు బంగారు తిరుచ్చిపై ఆలయ మూడు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు హారతులు బట్టి స్వామి వారి అసిస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓ శ్రీమతి వరలక్ష్మి, ఏ.ఈ.ఓ శ్రీ యం.గోపీనాథ్, సూపరింటెండెంట్ శ్రీ తెనేపల్లి వెంకటస్వామి, అర్చకులు : కె యస్ రాజు స్వామి, సంతాన కృషన్ అధ్యాపక , ఘనాపాటి తిరువెంగడం స్వామీ పరిచారిక, రమణయ్య జమేధార్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించడమే లక్ష్యం




**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో నిర్వహించిన వరల్డ్ ఫుడ్ ఇండియా 2023 లో పాల్గొని పారిశ్రామికవేత్తలతో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అన్ని విధాల అనువైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్రం, పరిశ్రమల స్థాపనకు అన్ని సౌకర్యాలతో, మౌలిక వసతులతో పెట్టుబడులను ఆకర్షించేందుకు సరైన రాష్ట్రమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడంతోపాటు, నిరుద్యోగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలంతా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి కాకాణి సమక్షంలో పరిశ్రమల స్థాపనకై రాష్ట్ర ప్రభుత్వంతో పలువురు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ దేశానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంతో అవసరం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి**

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఈ దేశానికి,రాష్ట్రానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంతో అవసరమని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్ లో శనివారం ఆయన స్టార్ 9 న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి జిల్లా కమిటీతోపాటు అనుబంధ సంఘాల కు కూడా కొత్త కమిటీలు వేయడం జరిగిందన్నారు.పార్టీ కోసం బాగా పనిచేసే వారిని నియమించి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు దిశా నిర్దేశాలను వివరించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పడం జరిగిందన్నారు. కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన అను అనుకూలతను మన రాష్ట్రంలో కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని పార్టీ మండల కమిటీలకు అనుబంధ సంఘాల కమిటీలకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గూడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గుంటమడుగు కృష్ణంరాజు,రాష్ట్ర కోఆర్డినేటర్ రాపూరు బ్రహ్మయ్య,పీసీసీ టి సభ్యులు బాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
ఆదివారం 5 నవంబర్ 2023



## త్రిపుర గవర్నర్‌కి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** త్రిపుర గవర్నర్ గా నియమితులయిన సందర్భంగా మొదటిసారిగా తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబసమేతంగా విచ్చేసిన నల్లు ఇంద్రసేన రెడ్డికి శ్రీకాళహస్తి బిజెపి నాయకులు కోలా ఆనంద్ తిరుపతి విమానాశ్రయంలో బిజెపి నాయకులతో కలసి ఆత్మీయ స్వాగతం తెలియజేయడం జరిగింది.

## శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చీఫ్ జస్టిస్ లక్ష్మ రెడ్డి



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం పరిధిలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దరించుకున్న చీఫ్ జస్టిస్ లక్ష్మ రెడ్డి . ముందుగా ఆలయ అధికారులు చీఫ్ జస్టిస్ లక్ష్మ రెడ్డి కి స్వాగతం పలికి దర్శన ఏర్పట్లు చేసిన ఆలయ అధికారులు. అనంతరం ఆలయ అధికారులు చీఫ్ జస్టిస్ లక్ష్మ రెడ్డిని ఆశీర్వదించిన అర్చకులు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే టికెట్ రావాలంటే పూర్వ జన్మ సుకృతంగా భావించేవారు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ రావాలంటే పూర్వజన్మ సుకృతం గా భావించే వారిని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు దేవకుమార్ రెడ్డి అన్నారు.నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులతో పాటు అనుబంధ సంఘాల కమిటీలకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీకి 135 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు.ఆ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం వచ్చింది అంటే ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే వస్తుందన్నారు.ఈరోజు ఆ పార్టీ విలువ ఎవరికి తెలియడం లేదన్నారు.సర్వేపల్లి మాజీ శాసనసభ్యుడు,పిసిసి ఉపాధ్యక్షులు సివి శేషారెడ్డి మాట్లాడుతూ సొసైటీలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎంతో మేలు అనుకునే దృక్పథం ప్రజల్లో ఉందన్నారు.ప్రజలు ఇంకా కాంగ్రెస్ పార్టీని కలవరిస్తున్నారన్నారు.కానీ పార్టీని బలోపేతం చేసేందుకు మంచి నాయకత్వం గల వ్యక్తి పార్టీకి అవసరం అన్నారు.సమావేశంలో పిసిసి సభ్యులు టి బాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట మడుగు కృష్ణంరాజు ,రాపూరు బ్రహ్మయ్య ఎల్ సురేష్ ఫయాజ్, తోట సాయి గోపాల్,వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు,అనుబంధ కమిటీల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్.డి.ఎస్.ఎస్ పథకం కింద రూ.720 కోట్లు మంజూరు



- వ్యవసాయ మోటార్లుకు మీటర్ల పై అపోహ వద్దు
- వ్యవసాయ రంగానికి యధాతధంగా ఉచిత విద్యుత్తు
- ఏపీఎస్పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడిసియల్)డైరెక్టర్ టెక్నికల్ యన్.వి.ఎస్.సుబ్బరాజు ఆత్మకూరు డివిజన్ అధికారులతో రివ్యూ మీటింగ్ జరపడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన రివ్యూ మీటింగ్ పై ఆయన మాట్లాడుతూ ప్రజలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్, రైతులకు 9 గంటల విద్యుత్తు ఖచ్చితంగా ఇవ్వాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా సర్వీసుల జారీకి చర్యలు చేపట్టాలన్నారు. పునరుద్ధరించిన పంపిణీ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్.) స్కీం క్రింద నెల్లూరు జిల్లాకు 720 కోట్లు మంజూరు అయిందని దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించినట్లు తెలిపారు అన్ని డివిజన్లో ఈ పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. జగనన్న కాలనీలో విద్యుదీకరణ పనులు వేగంగా చేస్తున్నామని చెప్పారు. మరమ్మతులకు గురైన ట్రాన్స్ఫార్మర్లను 24 గంటల్లోగా మార్చాలని అలా మార్చకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు, ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్స్ తగ్గిస్తేనే సేవలు మెరుగుపడతాయని అన్నారు. 100% విద్యుత్ బకాయిలు వసూలు చేయాలన్నారు. ఏవైనా సమస్యలు అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వర్క్ ఆర్డర్లు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్స్ మెయింటెనెన్సు ఖచ్చితంగా చేయాలని అలా చేయక ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దాని రిపేర్ అయ్యే ఖర్చు సంబంధిత అధికారులే భరించాలని, కావున ప్రతి అధికారి, సిబ్బంది మెయింటెనెన్సు ఖచ్చితంగా చేయాలని తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని, వినియోగదారునికి సంతృప్తికర సేవలు అందిస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని తెలిపారు. ఏపీఈఆర్సి వారి ఆదేశాలు సారం వినియోగదారులకు సేవలు అందించకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి అపరాధ రుసుం విధించబడడం జరుగుతుందని తెలిపారు. స్టాండర్డ్ ఆఫ్ పెర్ఫార్మెన్స్(ఎస్ఓపి) నార్మ్స్ ప్రకారం నూతన సర్వీసులు జారీలో జాప్యం, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ ద్వారా ప్రస్తావనకు వచ్చిన సమస్యలు, పనుల అంచనా విలువ ఎస్టిమేట్స్ తయారీలో జాప్యం, విద్యుత్ స్తంభాలు, లైన్లు, స్తంభాల మీటర్లు మార్పు ,అధిక బిల్లింగ్ తదితర సమస్యలపై పౌర పట్టిక ప్రకారం పరిష్కరించాలని లేనిచో ప్రతి ఉద్యోగికి అపరాధ రుసుం పడుతుందని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ యధాతథంగా కొనసాగుతుంది అని వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టడం వల్ల ఉచిత విద్యుత్ ఉండదని ఎవరు అపోహ పడాల్సిన పనిలేదన్నారు. రైతులు ముందస్తుగా బిల్లులు చెల్లించాల్సిన పనిలేదన్నారు. వ్యవసాయానికి విద్యుత్ వినియోగించుకున్నందుకు రైతులు చెల్లించాల్సిన బిల్లుల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ)ద్వారా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. దాని నుంచే డిస్కమ్ లకు వెళుతుందన్నారు. అంతేకాదు... ఈ నగదును ప్రభుత్వం ముందుగానే రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు డిస్కమ్ లకు ముందుగా బిల్లులు చెల్లించాల్సిన అగత్యం ఉండదన్నారు. రైతుల జేబు నుంచి ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఏ విధంగా ఉచిత విద్యుత్ పొందుతున్నారో, అదే విధంగా ఇక మీదట కూడా పొందుతారు. ఉచిత విద్యుత్తు కు అయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అధికారులు, సిబ్బంది రైతులకు తెలపాలని తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే కాపురం ఉండడం లేదని తెలుస్తుంది అని వారికి టి.ఏ. బిల్లులు ఆపివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు, సంస్థ ఉద్యోగులు వినియోగదారునికి డిజిటల్ పేమెంట్ లపై అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే సంస్థ కు రావలసిన రెవెన్యూ బకాయిలను వెంటనే రాబట్టాలని సంస్థ ఆర్థిక పురోగతి బాగుంటేనే సంస్థ బాగుంటుంది అని బకాయిలు రాబట్టడం సంస్థ ఉద్యోగులందరి ప్రథమ బాధ్యత అని తెలిపారు. అనంతరం 132 కె.వి. ఆత్మకూరు సబ్ స్టేషన్ మరియు 33 కె.వి.నెల్లూరు పాలెం సబ్ స్టేషన్స్ ను తనిఖీ చేయడం జరిగింది మరియు సబ్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ రివ్యూ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు బి.జనార్దన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సురేష్, కోటేశ్వర రావు అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ మహేష్ పాల్గొన్నారు.

# ప్రతి నెల కలెక్షన్స్ 100 శాతం తీసుకురావాలి

- మొండి బకాయిలపై దృష్టి సారించండి
- విద్యుత్ పంపిణీ సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ విఎన్ బాబు



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ వి.ఎన్.బాబు టౌన్ -1, టౌన్-2 విద్యుత్ రెవిన్యూ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు వారికి ఏ ఏ వర్క్ అలికేట్ చేశారని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉద్యోగస్తులు అందరూ నిర్దేశించిన సమయానికి వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. బిల్లింగ్ 7వ తేదీ కి పూర్తి చేయాలని, స్కానింగ్ ద్వారానే నెలవారి విద్యుత్ బిల్లింగ్ చేపట్టాలని, మ్యానువల్ బిల్లింగ్ చేపట్టరాదని, ఖచ్చితమైన రీడింగ్ తీసి వినియోగదారునికి సకాలంలో బిల్లు ఇవ్వాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. అక్టోబర్ నెలలో ప్రైవేట్ కలెక్షన్ 100 శాతం సాధించినందుకు మొదటగా ఎస్.ఈకి, అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ విధంగానే ప్రతి నెల కలెక్షన్స్ 100 శాతం తీసుకురావాలని తెలిపారు. మొండి బకాయిలు కూడా ఉన్నాయని వాటిని కూడ రాబట్టాలని తెలిపారు. మొండి బకాయిదారుడుకి ఇంకొక సర్వీసు ఉంటే దానిని డిస్ కనెక్షన్ చేయాలని ఆదేశించారు. డైయిలి డిస్ కనెక్షన్ లిస్ట్ ఆపరేట్ చేయాలని సూచించారు. అరియర్స్ లో ప్రతి నేల 10 శాతం వసూలు చేయాలని సూచించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే సంస్థ కు మనకు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, జనరల్ మేనేజర్ రెవిన్యూ సురేంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 5 నవంబర్ 2023

# యువతలో భక్తి భావం పెంచే దిశగా..!



▸▸ గోవింద కోటి రాస్తే తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం..

▸▸ టీటీడీ ఈవో ధర్మారెడ్డి

▸▸ సరికొత్త కార్యక్రమానికి టీటీడీ శ్రీకారం

*టీటీడీ ఇటీవల మరో కీలక నిర్ణయం తీసుకుంది.. యువతలో భక్తి భావం పెంచే దిశగా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గోవింద కోటి పేరుతో కార్యక్రమాన్ని రూపొందించింది. ఇటీవల జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ బుక్స్ ఎక్కడ దొరుకుతాయి అనే సందేహాలు ఉన్నాయి. దీనిపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి క్లారిటీ ఇచ్చారు.*

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గోవింద కోటి రాస్తే తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన కల్పిస్తామని టీటీడీ తెలిపిన సంగతి తెలిసిందే. గోవింద కోటి పుస్తకాలను టీటీడీ ముద్రిస్తోందని.. త్వరలో ఆన్లైన్ తో పాటు టీటీడీ కళ్యాణ మండపాలు, సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు. అలాగే ఎక్కువ మంది భక్తుల కోరిక మేరకే మూడు నెలల ముందుగా ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు విడుదల చేస్తున్నామన్నారు. భగవద్గీత సారాంశాన్ని విద్యార్థులకు అందించాలని ఇటీవల బోర్డు సమావేశంలో ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి నిర్ణయించారన్నారు. ఇందుకోసం 30 పేజీల్లో భగవద్గీత సారాంశాన్ని కోటి పుస్తకాలుగా ముద్రించి విద్యార్థులకు అందజేస్తామన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు భగవద్గీత పై పోటీలు నిర్వహిస్తున్నాం. పురాణాలు, ఆర్ష వాంగ్మయంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. అంతేకాదు టీటీడీ డిసెంబర్‌లో విద్యార్థుల కోసం పోటీలు సైతం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు తిరుమలలో అధిక ధరలపైనా ఈవో స్పందించారు. తిరుమలలో చాలా సంవత్సరాలుగా స్థానికులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇతర వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టాక్సీల చార్జీలను నియంత్రణకు ప్రయత్నిస్తామన్నారు. శ్రీవారి ఆలయంలో 1980 ప్రాంతంలో కులశేఖరపడి వరకు భక్తులు వెళ్లి స్వామివారిని దర్శించుకునేవారన్నారు. ఆ తర్వాత క్రమంగా రోజుకు 35,000 మంది దర్శనానికి వచ్చేటప్పటికి కొలువు మండపం వరకు వెళ్లేవారన్నారు. 2006వ సంవత్సరం తర్వాత భక్తుల సంఖ్య 70 వేల నుంచి 80 వేలకు పెరిగిందన్నారు. అప్పటినుంచి జయవిజయుల వద్ద నుంచి మహాలఘు దర్శనం అమలు చేస్తున్నారన్నారు. వీఐపీలకు మూడు గంటలు మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పిస్తున్నామని.. ఈ వ్యవస్థ అన్ని ఆలయాల్లోనే ఉందన్నారు. దాతలు విరాళం అందించిన తర్వాత ప్రయోజనాలు పొందకుండా ఉన్నట్లయితే రిసిప్టులను కలిపి ఒకే విరాళంగా పరిగణించి కొత్త ప్రయోజనాలు వర్తింప చేస్తామని కూడా తెలిపారు. టీటీడీ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. రామకోటి తరహాలోనే గోవింద కోటి పేరుతో సరికొత్త కార్యక్రమం ప్రారంభించింది. గోవింద కోటి రాసిన 25 ఏళ్ల లోపు వారికి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఒకసారి తిరుమల స్వామివారి బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయించారు. అంతేకాదు 10 లక్షలా 1,116 సార్లు గోవింద నామం రాసినవారికి దర్శనం కల్పిస్తారు. యువతలో హైందవ సనాతన ధర్మ వ్యాప్తి కోసం ఈ గోవింద కోటిని తీసుకొచ్చామన్నారు.

# టీడీపీతోనే అందరికీ సంక్షేమ పథకాలు



▸▸ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

▸▸ దళితుల నమ్మక ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజలకు తెలిపారు.భవిషత్ కి గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ 4వ రోజు ప్రచార కార్యక్రమంలో భాగంగా. శనివారం గూడూరు పట్టణం 16 వ వార్డు కర్ణాల వీధి లో స్థానిక నాయకులు వాసిలి ప్రవీణ్, తూపిలి సురేంద్ర,రామారావు, కుమ్మురు సుమన్, హిమ సాయి తో కలసి ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలుపుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాండ్ లను ప్రజలకు అందజేశారు.మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని విధాల వెనకబడి పోయిందని గతంలో చంద్రబాబు నాయుడు ఉన్నపుడు అన్నింటిలో ముందుండే రాష్ట్రం ఈ రోజు ఎలా ఉందొ ప్రజలకు తెలుసని అన్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ లపై అధిక దాడులు చేయిస్తుందని ఆయన వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

## ఓట్లు వేయడానికి మాత్రం ఎస్సీలు కావాలి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు తో కలసి రాష్ట్రంలో ఉన్న సైకో ఈ పాలనకు అంతం కలసి పనిచేస్తున్నారు.మహిళలకు మినీ మ్యానీఫెస్టోలోని అంశాలైన తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ ఒక్కరికి యేటా 15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 15 వందలు, అన్నదాతలకు యేటా 20 వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా యేటా 4 సిలిండర్లు ఉచితంగా అందచేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణం పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మాజీ కౌన్సిలర్లు వాటంబేటీ శివకుమార్,గాయం రమణయ్య,మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం,అలీ హుస్సేన్, సద్దాం,అమరయ్య నాయుడు,యువత వేముల సునీల్,గుండాల సందీప్,శ్రీకాంత్,వెంకట సాయి,పార్వతయ్య, స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# పేట ప్రజలకు అందుబాటులో అంబేద్కర్ భవన్

▸▸ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణ ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవనంను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేట్ సంజీవయ్య అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని అంబేద్కర్ భవన పునర్నిర్మాణాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవన్లో అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో అంబేద్కర్ భవనం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే వెంట నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు,వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసిపి నాయకులు కటకం జయరామయ్య, పేర్నాటి రాహుల్ తదితరులు ఉన్నారు.

# ఆర్మేనుపాడు ఎంపీటీసీ రఘు రామరాజును పరామర్శించిన వైకాపా నేతలు..!!



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మండలం ఆర్మేనుపాడు ఎంపీటీసీ రఘు రామరాజు, ఇటీ వల హార్ట్ ఎటాక్ గురై నెల్లూరు బొల్లినేని హాస్పిటల్ లో చికిత్స తీసుకుని అనంతరం గూడూరు లో ఆయన స్వగృహంలో వి శ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న భట్లకనుపూరు గ్రామానికి చెంది న గున్నం సేవా ట్రస్ట్ అధినేత మధుసూదన్ రెడ్డి,వైకాపా సీనియ ర్ నాయ కులు దామోదర్ రాజు,రవీంద్రరెడ్డి, అత్తివరం ఎంపీటీసీ శేఖర్, తిరు మల పూడి సర్పంచ్ గోపాలయ్య శనివారం ఆయనను పరామర్శిం చారు.రఘు రామరాజు తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాల ని,భగవంతుని ఆశీస్సులు ఎల్ల ప్పుడూ ఆయనకు ఉండాలని వారు ఆకాం క్షిం చారు.అ నంతరం రఘు రామరాజు మనవడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో అర్హత సాధించిన ఎంజీఎం స్కూల్ విద్యార్థులు



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కాంపిటీషన్లో చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్ నుంచి ఎం డింపు శివాని టెన్త్ క్లాస్ యోగలో రాష్ట్రస్థాయిలో మూడో ప్లేస్ సాధించింది. మరియు హర్షవర్ధన్ 9వ క్లాస్ రాష్ట్రస్థాయి యోగాలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూరి ఆధ్వర్యంలో జరిగాయి. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ వీరవాసరం భీమవరంలో ఈనెల ఒకటో తారీకు నుండి జరిగిన యోగ కాంపిటీషన్ను మూడు రోజులపాటు ఇంటర్నేషనల్ యోగ మాస్టర్ సుజాత ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మునిరత్నం నాయుడు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు రవి,మాధవి మరియు యోగా టీచర్ సుజాత పాల్గొన్నారు.

# ఏడుకొండలవాడికి కాసుల వర్షం

▸▸ అక్టోబర్‌లోనూ రూ.100 కోట్ల మార్క్

▸▸ శ్రీవారి సేవలో 21.75 లక్షలమంది



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రెండు బ్రహ్మోత్సవాలు జరగడంతో పాటూ తమిళుల పెరటాసి మాసం కారణంగా భక్తుల రద్దీ కనిపించింది. దీంతో తిరుమల శ్రీవారి హుండీకి భారీగా ఆదాయం సమకూరుతోంది. అక్టోబర్ నెల కూడా శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్ల రికార్డ్ కొనసాగింది. గత నెల (అక్టోబర్)లో శ్రీవారిని 21.75 లక్షలమంది భక్తులు దర్శించుకున్నారు. మొత్తం 8.30 లక్షల మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారికి హుండీ ద్వారా రూ.108.65 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీటీడీ తెలిపింది. అంతేకాదు అక్టోబర్ నెలలో 1.05 కోట్ల లడ్డూలను భక్తులకు టీటీడీ విక్రయించింది.. 47.14 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గతేడాది మార్చి నుంచి తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్ల మార్క్‌ను అందుకుంటోంది. కరోనా కారణంగా గతేడాది మార్చి వరకు భక్తుల రద్దీ పెద్దగా కనిపించలేదు.. ఆ తర్వాత నుంచి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భక్తుల రద్దీ పెరుగుతూ వచ్చింది.. వీకెండ్‌తో పాటూ పండగల సమయంలోనూ కొండపై రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ క్రమంలో స్వామివారి హుండీకి వచ్చే ఆదాయం కూడా పెరుగుతోంది. రూ.100 కోట్ల మార్క్‌ను ఈజీగా అందుకుంటోంది.



## కలకాలం సంతోషంగా జీవించండి

▸▸ నిశ్చితార్థ కార్యక్రమంలో కొత్త జంటను ఆశీర్వదించిన

▸▸ తేదేపా మాజీ మంత్రి పొంగూరు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు ధనలక్ష్మీపురం వద్ద ఉన్న కల్పన రెసిడెన్సియల్లో శనివారం జరిగిన నిశ్చితార్థ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త జంట ..సౌమ్య, సాయి స్వాభానుల కలకాలం సంతోషంగా జీవించాలని నారాయణ ఆశీర్వదించారు. రిసెప్షన్ విచ్చేసిన నారాయణతో నూతన వధువరులు పోటోలు తీసుకున్నారు..

## బాలిరెడ్డిపాలెం శ్రీ పట్టాభిరామాలయంలో అయ్యప్ప మాల ధారణ



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో భక్తులు అయ్యప్ప మాల ధారణ చేశారు. అయ్యప్పల శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా ఆలయంలోని అయ్యప్ప స్వామికి, భవానీ శంకర స్వామికి విశేష పూజలు చేసిన ఆలయ అర్చకులు దీవి అనంతాచార్యులు భక్తులకు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా అనంతాచార్యులు మాట్లాడుతూ సుమారుగా 50 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహం ఆలయంలో ఉన్నదని, ఆ స్వామివారి అనుగ్రహంతో విశేష పూజలు జరిపి భక్తులకు మాలధారణ చేయడం జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమాలలో కుంచెం కొండయ్య, తానా శ్రీనివాసులు, ముమ్మడి సుబ్బయ్య, చందు, కుంభాల అంకయ్య, బట్ట సునీల్, మామిడిపూడి భరత్ చంద్ర, పాముల చిన్న, తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే టపాకాయల అమ్మాలి

▸▸ ఆర్డీవో నిశాంత్ రెడ్డి



**తిరుపతి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** టపాకాయల అమ్మకాలకు అనువైన ప్రదేశాలను రెవెన్యూ పోలీస్ ఫైర్ అధికారులు సమన్వయంతో పరిశీలించాలని తిరుపతి ఆర్డిఓ నిశాంత్ రెడ్డి సూచించారు. దీనిలో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో దీపావళి సందర్భంగా టపాకాయల అమ్మకాల అనుమతులు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో అమ్మకాల ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. లైసెన్సుదారులు తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలని ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మరాదని సూచించారు. దుకాణాల వద్ద ఏర్పాటు చేయవలసిన ఫైర్ సేఫ్టీ ఇసుక డ్రమ్ములు నీటి డ్రమ్ములు సిద్ధంగా ఉండాలని సూచించారు. దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని అన్నారు. లైసెన్సుదారులు మాత్రమే అక్కడ ఉండి అమ్మకాలు జరపాలని అన్నారు. అమ్మకం దారులు నిరంతరం దుకాణాల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో టపాకాయల అమ్మకాల యూనియన్ నాయకులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగివుండాలి..

▸▸ జడ్జి శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు పట్టణం లోని తెలుగు గంగ కాలనీ ఏపి బాలికల గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల నందు చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ మరియు సీనియర్ న్యాయవాదులు మల్లికార్జునయ్య, రాజేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.బాలికలకు వర్తించు చట్టాలపై, బాల్య వివాహాలు నిర్మూలన చట్టం, సమాచార హక్కు చట్టం, లీగల్ సర్వీస్ చట్టాలు..మొదలైన వాటిపై అవగాహన కల్పించారు మరియు బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి కోరారు. మీ ఊర్లోగాని , మీ పరిసర ప్రాంతాల ఏవైనా సమస్యలు ఉన్నచో తక్షణమే అర్జీ రాసి ఇచ్చినచో, పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. న్యాయ ఉచిత సలహాల కోసం 15100 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.





## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వెంకయ్య నాయుడు



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శనివారం ఉదయం భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా వారు ధ్వజ స్థంభానికి మొక్కి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి దర్శన అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలకగా టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తీర్థ ప్రసాదాలు అందచేశారు. వీరి వెంట మాజీ టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనతోనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని ఏటిగట్టు కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వైసిపి అరాచకాలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, తిరుపతి పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి బిరదవాడ నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మొండెంబాబు, గుంటూరు లక్ష్మయ్య,నిత్య కృష్ణారెడ్డి,కొండూరు కృష్ణమూర్తిరాజు, పాజర్లలోకనాదం,అరిగొండ జయరామయ్య, పలుకూరు ముత్యాలయ్య,పట్టణ కార్యదర్శి మల్లాం రవి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,తెలుగు యువత టౌన్ అధ్యక్షులు షేక్ రెహమాన్,బల్లి ముత్యాలయ్య,తిరుపతి పార్లమెంట్ మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి బిట్రగుంట గీతారెడ్డి, నాయుడుపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు రావూరు హైమావతి,పట్టణ కార్యదర్శి షేక్ సులేమాన్, సమీఉల్లఖాన్,మంజీర శశి కుమార్,గిండీ సోమనాథ్ , మన్నూరు వెంకటేష్,నైనపగారి భానుతేజ, వాకిరి వెంకటేశ్వర్లు,నాయుడుపేట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం చరణ్ , నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ ఖలీల్తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
ఆదివారం 5 నవంబర్ 2023

# వైసీపీ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి





- 2024 టార్గెట్..
- 39,7,40,5 డివిజన్ల టీడీపీ నాయకులతో

### మాజీ మంత్రి నారాయణ సమీక్షా సమావేశం

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజక`వర్గంలోని 39,7,40,5 డివిజన్ల టీడీపీ నాయకులతో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూ రు నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ తెలుగుదేశం పార్టీ గెలుపుపై వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ.మన ందరి టార్గెట్ 2024 అని.ప్రతీ ఒక్కరూ టీడీపీ, జనసేన గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రధానంగా వైసీపీ వైఫల్యా లను.గడప గడపకు తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజి జెడ్పిటిసి ముప్పాళ్ళ విజేత.. టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిమంది తరలిరండి.!

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు అంతిమ పోరాటా నికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్య దర్శి గోవిందువాసు మాదిగ పిలుపునిచ్చారు.20 23నవంబర్ 11వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను లక్షలాది మంది మాదిగలతో కలిసి నిర్వహించి తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.ఎస్.ఆర్ కాలనీ నందు శనివారం మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రలను పంపి ణీ చేస్తూ..చైతన్యం కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదియేళ్లు దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి కూడా బీజేపీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో పెట్టకపోవడం,ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మోసగిస్తుంటే ప్రశ్నించాల్సి న ప్రతిపక్ష కాంగ్రెస్,ఒత్తిడి పెంచాల్సిన రాజకీయ పక్షాలు,అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్న బీఆర్ ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించి అన్యాయం చేశాయ ని మండిపడ్డారు.అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఫలాలు అన్ని వర్గాలకు అందాలని సామాజిక న్యా యం కోసం మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరా టాన్ని కొనసాగిస్తున్నామన్నారు.ప్రస్తుతం వర్గీకరణ అంశం చివరి దశకు చేరుకున్నదన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ మూడు దఫాలుగా హామీలు ఇచ్చా రని,ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.మాది గల సహనాన్ని పరీక్షించొద్దని,మాదిగల ఆకాంక్షను నెరవేర్చకపోతే యుద్ధాన్ని తీవ్రతను చేస్తామన్నారు అందులో భాగంగానే ఈనెల 11వ తేదీన లక్షలాది మందితో మాదిగ,మాదిగ,ఉపకులాల శక్తిని ప్రపం చం తమ వైపు చూసేలా కనీవిని ఎరగని రీతిలో విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని తెలిపారు.ప్రతిమాది గ ఇంటికి తాళాలు వేసి లక్షలాదిగా హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు.రాజకీయాల కతీతంగా మాదిగ జాతి ఏకమై మాదిగలవిశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కినబోయిన వెంకటేశ్వర్లు, కప్పల చిన్నయ్య,మొండెం శ్రీనివాసులు,పామర్తి బొమ్మక్క,గొర్రిపాటి సుజాత,మాసారం సుబ్బమ్మ, తప్పెట్ల కళాకారుడు గొర్రిపాటి జ్ఞానయ్య,తదితరు లు పాల్గొన్నారు.









# ఎం ఫ్యాషన్స్ మెన్స్ కలెక్షన్స్‌ను ప్రారంభించిన నారాయణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీడీపీ కార్యకర్త రఫీ.నెల్లూరు నగరం 39వ డివిజన్‌లో ఎంఫ్యాషన్స్ మెన్స్ కలెక్షన్స్ నూతన షాప్ ను ఏర్పాటు చేశారు. షాప్ ప్రారంభోత్సవానికి.మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు విచ్చేసి... షాప్‌ను ప్రారంభించారు. రఫీ.నూతన షాప్ ను ప్రారంభించడం సంతోషకరమని వారు తెలిపారు. వ్యాపారం మరింత అభివృద్ధి చెందడంతోపాటు.ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగర వాసులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట.టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సవరణల్లో ఎలాంటి అవకతవకలు ఉండకూడదు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓటరు జాబితాలు పరిశీలన ప్రత్యేక డ్రైవ్లో భాగంగా లు కేంద్రాలను ఆర్డిఓ కిరణ్ కుమార్ పరిశీలించారు. శనివారం ఉదయం ప్రత్యేక డ్రైవ్ను ప్రారంభించారు. రెండు రోజులు (4,5 తేదీలు) నిర్వహించనున్న కార్యక్రమంలో ఓటర్ల నమోదు సవరణలు చేపడుతున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం పట్టణ పరిధిలో కేంద్రాల్లో బిఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. సవరణల్లో ఎటువంటి అవకతవకలు చోటు లేకుండా చూడాలన్నారు. దీంతోపాటు పలు మండలాల్లోని కేంద్నానలు తనిఖీ చేసి పరిశీలించారు.





